18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 13 జనవరి 2025


బృందావనం ఫ్యామిలీ రెస్టారెంట్ A/C
అంబారుపేట వై జంక్షన్ హైవే, విజయవాడ రోడ్డు, అంబారుపేట, నందిగామ మండలం.



కష్టమర్లకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలతో..
అన్ని రకముల వెజ్ & నాన్ వెజ్ క్యాటరింగ్ సౌకర్యం కలదు.



ప్రొ॥ కొమ్మి దేవి వర ప్రసాద్ Cell : 93968 77090, 80968 77090
శ్రీ సాయితేజ ఎంటర్ ప్రైజెస్
మా వద్ద అన్ని రకముల సిమెంట్స్ మరియు ఇనుము హోల్‌సేల్ రేట్లకే రిటైల్ గా లభించును
హోల్‌సేల్ డీలర్ : అల్ట్రాటెక్, బాంగూర్ సిమెంట్, మహా, ప్రియ, సువర్ణ, శ్రీ సిమెంట్, చెట్టినాడు, దక్కన్, హేమాద్రి, రామ్‌కో, నాగార్జున, వైజాగ్ స్టీల్స్, సింహాద్రి, తిరుపతి,TMT Rebars
CSI చర్చి ఎదురుగా, RTC బస్టాండ్ దగ్గర, నందిగామ, ఎన్.టి.ఆర్. జిల్లా



శ్రీ కనక దుర్గమ్మ తల్లి బంటుమిల్లి
శ్రీ కలుగోళ శాంభవి దేవి కావలి
శ్రీరామలింగేశ్వర స్వామి బాపట్ల
శ్రీపర్వత వర్ధిని సమేత శ్రీరామలింగేశ్వర స్వామి చిన్నక్రాక
శ్రీభ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి నిజాంపేట్, హైదరాబాదు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు - 2025
ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు గారు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో ఆధ్యాత్మిక సేవలో మంచి గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కృష్ణాజిల్లా లోని బంటుమిల్లి, బాపట్ల జిల్లా లోని బాపట్ల, నెల్లూరు జిల్లాలో కావలి, ఎస్.ఎస్.ఆర్. జన్మించిన చిన్నక్రాక గ్రామము నెల్లూరు తదితర ప్రాంతాలలో విశేషమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారి సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షిస్తున్నాము.



శ్రీధరమల్లె సీతారామాంజనేయులు ( SSR )
శ్రీమతి జానకీ లక్ష్మీ
ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయులు
శ్రీ పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ శ్రీమతి సౌజన్య
హైదరాబాదు



సంక్రాంతి శుభాకాంక్షలతో...
SUN RAYS GREEN POWER SOLUTIONS
Opp.Municipal Park, Main Road, MACHILIPATNAM-521 001
మీ ఇంటి కరెంటు మీరే తయారు చేసుకోండి.



25 YEAR WARRANTY
కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతి ఒక్క ఇంటికి ఈ సోలార్ ప్లేట్స్‌ను రూ. 78 వేలు సబ్సిడీ అందించబడుతుంది.
పి.ఎం సూర్యఘర్ యోజన పథకం ప్రతి ఇంటికి సోలార్ ప్లేట్స్ అమర్చడం ద్వారా 300 యూనిట్స్ కరెంటు ఉచితంగా పొంది ప్రతి నెలా మీ యొక్క డబ్బు ఆదా చేసుకోండి మరిన్ని పూర్తి వివరములకు సంప్రదించండి
సతీష్ ఘంటా
మున్సిపల్ పార్కు ఎదురుగా
మచిలీపట్నం
సెల్ : 9885539355
Listen N Vision





జిల్లా ప్రజా ప్రతినిధులకు
జిల్లా అధికారులకు
జిల్లా ప్రజలకు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
మీ....
గోవాడ కృష్ణారావు,
కార్యనిర్వహణాధికారి
శ్రీ వాకలమ్మ అమ్మవారి దేవస్థానము
మంగినపూడి గ్రామం బందరు మండలం
శ్రీ జగన్నాధస్వామి వారి దేవస్థానము
జగన్నాధపురం మచిలీపట్నం
శ్రీ బాల నాగేశ్వరస్వామి వారి దేవస్థానము
చినయాదర మచిలీపట్నం మండలం.
శ్రీబొబ్బిలి వేణుగోపాలస్వామి వారి దేవస్థానము
నిజాంపేట మచిలీపట్నం



సంక్రాంతి శుభాకాంక్షలతో...
శ్రీ వెంకటేశ్వర సర్వీస్ స్టేషన్
పాత బస్టాండ్, నందిగామ.
నల్లాని సత్యనారాయణ నల్లాని రాఘవేంద్ర నల్లాని రవి



### ఘనంగా డాకు మహారాజ్ సినిమా రిలీజ్ సంబరాలు

**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:** పట్టణంలోని విజయ పిక్చర్ ప్యాలెస్‌లో నటరత్న నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజు సినిమా రిలీజ్ సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమానులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సినిమా హిట్ అయిన సందర్భంగా స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ అధ్యక్షులు కొత్త మొగిలేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి చావా సతీష్, టిడిపి నాయకులు యంద్రపల్లి శ్రీనివాసరావు, మండవ శ్రీను, కొమ్మినేని దుర్గాప్రసాద్, గర్నిడి ప్రభాకర్, మల్ల వెంకటేశ్వరరావు, అన్నం బుచ్చిబాబు, చాకిరి శీను తదితరులు పాల్గొన్నారు

### జూదం జోలికి పోవద్దు

**నందివాడ ఎస్.ఐ కె.శ్రీనివాస్**



**నందివాడ మేజర్ న్యూస్:** రానున్న సంక్రాంతి పండుగ నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్నటు వంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు మండలంలో అంతటా వివిధ గ్రామాల్లో కోడిపందాలకు ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేయడం, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ఆటోలలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా కాన్వాసింగ్ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ...కోడి పందాలు గానీ పేకాటలు గాని నిర్వహించిన, పాల్గొన్న చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ముఖ్యంగా యువత జూద క్రీడలకు దూరంగా ఉండాలన్నారు. జూద క్రీడల్లో పాల్గొంటే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, ఈ క్రిమినల్ కేసులలో యువత చిక్కుకుంటే వారికి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని సంక్రాంతి పండగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలకు మొగ్గు చూపాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ గడుపుకోవాలని, సమాజంలో మంచి పేరు సంపాదించుకొని ఉన్నత స్థానంలో ఉండాలని హితవు పలికినారు.

### కంచలలో మినీ గోకుల షెడ్డులు ప్రారంభోత్సవం



**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:** పశు సంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పశువులు కలిగిన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ వెల్లడించారు.మండలంలోని కంచల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను వీరంకి వీరాస్వామిన్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మండదపు వెంకటరావు, మాదల సురేష్, కంచల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ముకూరు కృష్ణ, మిని గోకులం షెడ్డు లబ్ధిదారుడు నేతుల రాధా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండలంలో ఎక్కడైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రతాపరెడ్డి ఆది వారం పేర్కొన్నారు. బరులు ఏర్పాటు చేసిన లంకపల్లి తదితర గ్రామాలలో ఎస్ఐ ప్రతాపరెడ్డి తమ సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కోడిపందాలు, జూదం, చిత్తులాట చట్టరీత్యా నేరమని అలాంటి అసాంఘిక చర్యల కు గ్రామాలలో పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను ఎస్ఐ హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్గొన్నట్లయితే ఫోన్ నెంబర్ 9440796472 కు తెలియపరచల్సిందిగా, తెలియపరచిన వారి నెంబర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు

# గోకులాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం



**వత్సవాయి, జనవరి 12,మేజర్ న్యూస్ :** మండలంలో వత్సవాయి, మక్కపేట,గోపినేనిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పర్యటించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్డులను, సిసి రోడ్లను కూటమి నాయకులతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ గోకులాల నిర్మాణంతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది రైతులకు ఆర్థిక చేయుత లభిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తర్వాత పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే 12,500 గోకులాలను నిర్మించినట్లు వివరించారు. ఒక్కొక్క గోకులని సుమారు 2 లక్షల 30 వేల రూపాయలతో నిర్మిస్తున్నామని తెలిపారు.మక్కపేట గ్రామంలో 2 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో గోకులం షెడ్,25 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు,గోపినేనిపాలెం గ్రామంలో 2 లక్షల 30 వేల రూపాయల వ్యయంతో గోకులం షెడ్,20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు తద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇటువంటి అనేక పథకాలు ద్వారా గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తోందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కేవలం 260 గోకులాలకును మాత్రమే నిర్మించిందని గత పాలకుల నిర్లక్ష్యంతో పాడి పరిశ్రమ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. నిధులు దుర్వినియోగం తప్ప పాడి పరిశ్రమ అభివృద్ధికి గత వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల గాంధీ,సర్పంచ్ లు భూక్యా సీతమ్మ,మల్లెల శివ ప్రసాద్,బి శ్రీనివాసరావు,జనసేన పార్టీ నాయకులు బాడిశ మురళీకృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు సత్తి బేతోలు,పెంటయ్య,తిరుమలదేవి, కామినేని కిషోర్,నవీన్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీకేఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన



**గన్నవరం, జనవరి 12, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని వికెఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా.. పండుగలా.. ఆదివారం కేసరపల్లిలోని కళాశాల ప్రాంగణంలో జరిగింది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు.. స్నేహమేరా జీవితం.. వికెఆర్ కుటుంబం శాశ్వతం.. అంటూ తమలోని ప్రేమను చాటుకున్నారు. మన కలయిక అపూర్వం.. అంటూ నాటి తీపి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఆప్యాయత పలకరింపులు.. నాటి చిలిపి పనులతో పులకరింపులు.. జోకులతో కేరింతలు.. జీవితంలో సాధించిన విజయాలను పంచుకుని ఆ పాత మిత్రుల కలయికతో, ఎంతో ఆనందంగా నాటి అధ్యాపకులతో కలసి ఆత్మీయ సమ్మేళనం పండుగలా జరిపారు. ఇతర దేశాల నుండి వచ్చిన విద్యార్థులతో పాటు ఇతర రాష్ట్రాలు, ముఖ్య పట్టణాలలో నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి 1962 నుంచి 2025 వరకు విద్యార్థులందరూ ఒకే చోట కలిసి పండుగ వాతావరణాన్ని మైమరపించేలా సందడి చేశారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు బ్యాచ్ ల వారీగా కలిసి వారి అనుభవాలు, కాలేజీతో వారికున్న అనుబంధాలు నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం కలుసుకునేలా చేసిన కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా వేములపల్లి కోదండరామయ్య, లక్ష్మీ అన్నపూర్ణమ్మ దంపతులు, తొలి ప్రిన్సిపాల్ తాతినేని శ్రీనివాసరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మూల్పూరి వెంకట లక్ష్మీప్రసాద్, నాదెండ్ల బాలమురళీకృష్ణ లు స్వాగతోపన్యాసం చేశారు. కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు మద్దుకూరి విజయకుమార్, సీతారామస్వామి, గాంధీ బాబు లు మాట్లాడుతూ వికెఆర్ కుటుంబంలో సభ్యులు కావడం వల్లే ఎంతో ఆనందంగా, ఆరోగ్యంతో హాయిగా జీవనం సాగిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరించారు. పేద విద్యార్థులకు కావలసిన అవసరాలను తెలియజేశారు. కళాశాల అభివృద్ధికి యాజమాన్యం కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి, కార్యదర్శి జి ఎల్ ఎస్ ఎన్ ప్రసాద్ లు చేస్తున్న కృషిని ప్రశంసించారు. పూర్వ విద్యార్థుల కమిటీ కోశాధికారి రాంబాబు, సభ్యులు కొత్తంగి శ్రీనివాసరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. నాటి అధ్యాపకులను సముచితంగా గౌరవించారు. ఆత్మీయ విందు ఇచ్చారు.

## రాష్ట్రంలో బకాయిలు విడుదలతో నిజమైన సంక్రాంతి




**నందిగామ, జనవరి 12, మేజర్ న్యూస్:**రాష్ట్రంలో ఒకేసారి రూ 6700 కోట్ల బకాయిలు విడుదల చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లబ్ధిదారులకు నిజమైన సంక్రాంతి తెచ్చారని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పత్రిక ప్రజల ద్వారా తెలుపుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి రూ లక్ష కోట్లు పెండింగ్ బిల్లులు బకాయిలు పెట్టి పోయారని జగన్మోహన్ రెడ్డి పై వీరాస్వామిన్ మండిపడ్డారు.వడ్డీలు కడుతూనే ఈ భారాన్ని తీర్చుతూ రావడం చంద్రబాబు కి తప్ప మరొకరికి సాధ్యమయ్యే పని కాదని వీరాస్వామిన్ పేర్కొన్నారు.రెండు రోజులు ముందే వేల కోట్లు బకాయిలు చెల్లించి ఆయా వర్గాల సంక్రాంతి విలువ నిలిపారని వీరాస్వామిన్ ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారుల కళ్ళల్లో ఆనందం నింపినందుకు వ్యక్తిగతంగా తనకు సంతృప్తి అనిపిస్తుందని వీరాస్వామిన్ పేర్కొన్నారు.విద్యార్థులకు మూడు వేల కోట్లపైగా ఫీజులు కట్టకపోయిన జగన్ రెడ్డి ఆ పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుంటే విద్యాశాఖ మంత్రి లోకేష్ విజ్ఞప్తి మేరకు ఆరున్నర లక్షల మంది పిల్లలకు మేలు చేసే రూ. 788 కోట్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదలకు ఆమోదం తెలపడం చాలా హర్షనీయమన్నారు. యువనేత లోకేష్ వలన రాష్ట్రంలో వైసిపి రౌడీ మూకల అల్లర్లు అందుపులోకి వచ్చాయని రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కనిపించడంతో పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమల నెలకోల్పడానికి ముందుకొస్తున్నారని, యువత భవిష్యత్తుకు అహర్నుసులు శ్రమిస్తున్న జననేత చంద్రబాబుగారు, యువనేత లోకేష్ గత ప్రభుత్వంలో నెలకొన్న అస్తవ్యస్త విధానాలను సరిజేస్తూ రాష్ట్రాన్ని గాడిని పెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారని, రాష్ట్ర భవిష్యత్తు స్వర్ణమయమై స్వర్ణాంధ్రప్రదేశ్ కాబోతుందని వీరాస్వామిన్ ఆశాభావం వ్యక్తం చేశారు.



### ప్రజల జీవితాలలో మంచి వెలుగులు నింపే భోగి పండుగ

**అమరావతి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికీ భోగి మకర సంక్రాంతి పండుగ మంచి వెలుగులు నింపాలని,గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అన్ని వర్గాల వారు శుభాలను పొందుతారని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు తెలిపారు. మంచి సేవాతత్పరులు జీడిమెట్ల సవిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య దంపతులు ఆదివారం సాయంత్రం హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి దంపతులకు ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.వారు హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో చేస్తున్న సేవలను కొనియాడారు. ఎస్.ఎస్ ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవలో పాల్గొనాలని, ఆధ్యాత్మిక సేవలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన సతీమణి సౌజన్యకు అభినందనలు తెలిపారు. చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య భక్తులకు భోగి, మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డెక్కిన ఆటో కార్మికులు





## టీడీపీ ఎన్నికల హామీలు అమలు చేయాలంటూ భారీ ప్రదర్శన

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి ఎనిమిది నెలలు కావస్తున్న ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఐఎఫ్టియు ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జనవరి 12 ఆదివారం ఆటో కార్మికులు 250 ఆటోలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో సీతన్నపేట గేటు సెంటర్ నుండి ఫుడ్ కోర్ట్ జంక్షన్ వరకు జరిగిన ఈ ర్యాలీలో టిడిపి ఎన్నికల సమయంలో రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడీపీ, కూటమి పార్టీలు ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చాయని, వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఆటో, మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిల్లల చదువులకు, వివాహాలకు, అనారోగ్యాలకు బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. అదేవిధంగా మోటార్ కార్మికులపై పెనాల్టీల బారాలను వేస్తున్న జీవో నెంబర్ 21 రద్దు చేస్తామని ప్రతి ఆటో మోటార్ కార్మికులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని టీడీపీ ఎన్నికలలో కరపత్రాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారాలు చేశారన్నారు. నేడు అధికారానికి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం మోటారు కార్మికులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. కేవలం ఎనిమిది నెలలకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురవుతున్నా హామీల అమలుకు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆటో, మోటారు కార్మికులకు ఇచ్చిన పై ఎన్నికల హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి మాట్లాడుతూ ప్రతి ప్రతిపక్షంగా ఉన్నప్పుడు టిడిపి, జనసేన పార్టీలు ధరల పెరుగుదల, పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్ల గురించి ఆందోళనలు చేశారని, నేడు అధికారం వచ్చాక వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలే ఉన్నందున పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని వాటిని జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను శుష్క వాగ్దానాలుగా మిగుల్చకుండా ఆటో మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు, పెనాల్టీల జీవో నెంబర్ 21 రద్దు చేయుటకు, ప్రతి మోటారు కార్మికునికి 15 వేల రూపాయలు ఇచ్చేందుకు, కొత్త ఆటోల కొనుగోళ్లకు 5శాతం వడ్డీ రుణాలు అందించేందుకు చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు ఉపక్రమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు ముని శంకర్, ప్రగతిశీల ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.పెద్దిరాజు, నాయకులు డి.శ్రీదర్ బాబు, వై అప్పారావు, పింగళి రమణ, రఫీ తదితరులు నాయకత్వం వహించారు.

# ఉయ్యూరు వి.ఆర్.కె.యం హై స్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌కు ఘన సన్మానం.

**గన్నవరం, జనవరి 12, మేజర్ న్యూస్ :** తమ పూర్వ విద్యార్థి యార్లగడ్డ వెంకట్రావ్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ స్థాయికి చేరుకోవడం తమ పాఠశాలకే గర్వకారణమని ఉయ్యూరు వి.ఆర్.కె.యం హై స్కూల్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు అన్నారు. ఉయ్యూరు వి.ఆర్.కె.యం హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు యార్లగడ్డ వెంకట్రావు ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులను పేరుపేరునా పలకరిస్తూ ఆనాటి అల్లర్లను స్నేహితులతో కలిసి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి తన విద్యా జీవనంలో ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వమే కారణమన్నారు. గతంలో ఈ స్కూల్ లో సీటు రావాలంటే ఎన్నో రికమెండ్షన్ లు కావాల్సి ఉండేదని గుర్తు చేశారు. తాను ఏ వేదిక మీద ఉన్నపటికీ తాను చదువుకున్న స్కూల్ గురించి మాట్లాడుతూనే ఉంటానని అది ఎప్పటికీ మరచిపోలేని ఋణమని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్ లో ఉపాధి కల్పించే దిశగా ఈ పాఠశాల విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఉయ్యూరు తన రెండో ఇల్లు వంటిదని, తన మనసులో సుస్థిర స్థానం ఉంటుందన్నారు. అనంతరం తన సహచర పూర్వ విద్యార్థులతో కలిసి తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్చాలు అందచేసి గౌరవించారు.

# కన్నుల పండుగగా తాడంకి హైస్కూల్ శతాబ్ది వేడుకలు

**పామర్రు జనవరి 12 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం తాడంకి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతాబ్ది వేడుకలు ఆదివారం అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో కన్నుల పండుగగా జరిగాయి. 1921 లో ప్రారంభించిన ఈ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున శతాబ్ది ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో ఇప్పటివరకు దాదాపు లక్ష మందికి పైగా విద్యార్థులు చదువుకున్నారని వారిలో చాలామంది దేశ విదేశాలలో స్థిరపడ్డారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు విదేశాలలో ఉన్న వారు సైతం పెద్ద సంఖ్యలో తరలిరావడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా, పెనమలూరు, గన్నవరం శాసనసభ్యులు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నూరు వసంతాల చిహ్నంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పైలాన్ ను పూర్వ విద్యార్థులు ఆవిష్కరించారు. అలాగే ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించిన పెద్దలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రస్తుతం




పని చేస్తున్న ఉపాధ్యాయులను సైతం వీరంతా ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాల ఏర్పాటుకు మూలపురుషుడైన యలమంచిలి పిచ్చేశ్వరరావు కాంస్య విగ్రహాన్ని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని, అందుకు తన వంతుగా 50వేల రూపాయలు విరాళాన్ని అందిస్తానని ఈ సందర్భంగా గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు ప్రకటించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని, త్వరలో దానిని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వెంకట్రావు పూర్వ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దసంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించరాదు



### ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిసా బేగం

**కంచికచర్ల జనవరి 12 మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిస్సా బేగం హెచ్చరించారు. ఆదివారం సీఐ తెలియజేస్తూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా సరే బహిరంగ మద్యపానం సేవించిన, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ మద్యం తాగిన చర్యలు ఉంటాయన్నారు. ఇతర రాష్ట్రాల నుండి మద్యం తీసుకువచ్చి అమ్మిన, రవాణా చేసిన, కలిగి ఉన్న శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. కాబట్టి అందరూ ప్రశాంతమైన వాతావరణం లో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని సీఐ కోరారు.

## దుగ్గిరాలపాడులో రూ.12లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

### గోకులాన్ని, సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని దుగ్గిరాలపాడు గ్రామంలో నిర్మించిన గోకులాన్ని, సిమెంట్ రహదారులను విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వెచ్చించి 270 మీటర్ల పొడవునా గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తొలుత కోపూరు పెద్దదాసు మనుమడు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి






**గుడివాడ, మేజర్ న్యూస్:** వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని 1టౌన్ సీఐ శ్రీనివాస్ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ తో సెల్ఫీ పాయింట్ ఏర్పాటుచేసి ఈ రూల్స్‌ని ప్రజలందరూ తప్పక చదవాలని కోరిన సీఐ కోరారు. ఏలూరు రేంజ్ ఐజి సారధ్యంలో, కృష్ణాజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెహ్రూ చౌక్ రోడ్లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ రూల్స్ ప్రజలందరూ చదవాలని, గుడివాడ పట్టణ ప్రజలందరూ తప్పకుండా లైసెన్సు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించకుండా ఉండాలని, అలా డ్రైవింగ్ చేస్తే చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. కార్ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ధరిస్తే వారి కుటుంబం రక్షణ కలుగుతుందని ఇలా తగినన్ని జాగ్రత్తలు తీసుకొని డ్రైవింగ్ చేస్తే ప్రజలు బాగుంటారని వారి రక్షణ వారి కుటుంబ రక్షణగా ఉంటుందని వాహన చోదకుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వాహనచోదకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి తరిగొప్పుల నుండి మార్కెట్‌కి బస్సు సర్వీస్




**గన్నవరం, జనవరి 12, మేజర్ న్యూస్:** ఈ రోజు నుండి తరిగొప్పుల నుంచి మారేడు మాక, తేన్నేరు, గూడవల్లి, రామవరప్పాడు, గుణదల మీదుగా కాళేశ్వర మార్కెట్‌కి బస్ నడుపబడును. తరిగొప్పులలో ఉదయం 06.30 కు, మధ్యాహ్నం 13.15 కు బయలుదేరి కా" మార్కెట్ కి వెళుతుంది. సాయింత్రం 16.45 కు కా" మార్కెట్ లో బయలుదేరి 18.15 కి తరిగొప్పుల వస్తుంది. కావున ఈ రూట్ లోని ప్రయాణీకులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని గన్నవరం డిపో మేనేజర్ కోరుచున్నారు.

## అఖిల భారతీయ కోలి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులుగా పీవీఎల్ఎన్ రాజు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలోని, బట్లర్ రోడ్డులో గల లాల్ బహదూర్ శాస్త్రి చెరుకు రైతుల కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం అఖిల భారతీయ కోలీ సమాజ్ మొదటి కార్యచరణ సమావేశంలో, దేశంలోని 22 రాష్ట్రాల అధ్యక్షులు ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తరఫునుంచి విజయవాడ నగరానికి పీవీఎల్ఎన్ రాజు అఖిల భారతీయ కోలి సమాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల్ భారత్ కోలీ సమాజ్ దేశ అధ్యక్షులు, మాజీ ఎంపీ వీరేంద్ర కశ్యప్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శ్రామికుల శాఖ మంత్రి మనోహర్ కోరి, వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి, తెలంగాణ, అఖిల భారతీయ కోలి సమాజ్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ సత్యనారాయణ పవార్, 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. పీవీఎల్ఎన్ రాజు మాట్లాడుతూ వచ్చే అక్టోబర్ నెలలో విజయవాడ నగరంలో అఖిల భారతీయ కోలి సమాజ్ మహాసభ నిర్వహిస్తామని, దానికి అందరూ తరలి రావాలని కోరారు.

## సంప్రదాయ బద్ధంగా సంక్రాంతి సంబరాలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రంగవల్లికల ముగ్గులు.. కబడ్డీవంటి సంప్రదాయ క్రీడలు.. పాలపొంగళ్లు.. గొబ్బెమ్మలు. గోమాతలు గంగిరెద్దులు వెరసి జి.కొండూరులో సంక్రాంతి సంబరాలు నూతన శోభను సంతరించుకున్నాయి. ఈ సంబరాలకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, వసంత శిరీష ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాదు దంపతులకు ఘన స్వాగతం లభించింది. పుష్పములు వెదజల్లుతూ స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాలపొంగళ్లు పొంగించారు. గంగిరెద్దుల విన్యాసాలు చూశారు. ముత్యాల్లాంటి ముగ్గులను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. గోమాతలకు పూజలు చేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ క్రీడలు ఆడి సంక్రాంతిని ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలు చేతికొస్తున్న సమయంలో ఇటు రైతులు, అటు ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో సిమెంట్ రహదారులు, గోకులాల ప్రారంభోత్సవాలతో గ్రామాల్లో సంక్రాంతి ముందే వచ్చిందన్నారు. మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం న్యూస్ వన్ దినపత్రిక 2025 క్యాలెండర్లను ఆవిష్కరించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 17వ తెలుగు దేశం పార్టీ, తెలుగు యువత ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గల పోటీలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 17వ డివిజన్ రాణిగారితోటలోని ఆదివారం సంక్రాంతి ముగ్గల పోటీలను 17వ తెలుగు దేశం పార్టీ, తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్, 17,18వ డివిజన్ ల టీడీపీ ఇన్ చార్జ్ చెన్నుపాటి ఉషారాణి వ్యవహరించారు. పోటీల్లో ఉత్సహంగా పాల్గొన్న వారిని యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా, ఆనందంగా మెలగడానికి పండుగలు దోహదం చేస్తున్నాయన్నారు. సంక్రాంతి పండుగను ప్రతిఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు కొప్పోలు శ్రీనివాసచౌదరి మాట్లాడుతూ ఈ నెల 18న స్వర్గీయ దివంగత నేత, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా వేడుకలు నిర్వహించనున్నామని, గెలుపొందిన విజేతలకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, టీడీపీ సీనియర్ నాయకులు కాట్రాగడ్డ శ్రీను చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నామన్నారు. మొదటి బహుమతిగా కుట్టుమిషన్, రెండవ బహుమతిగా గ్రైండర్, మూడవ బహుమతిగా మిక్సీ, నాలుగు బహుమతిగా రైస్ కుక్కర్, 5 బహుమతిగా హాట్ బాక్స్, అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందించనున్నామన్నారు. కార్యక్రమాల్లో భాగంగా డివిజన్‌లో నందమూరి తారకరామారావు విగ్రహాలను ఆవిష్కరించనున్నారని, అనంతరం అన్నదానం కూడా నిర్వహిస్తున్నట్లు టీడీపీ సీనియర్ నాయకులు కొప్పోలు శ్రీనివాసచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో 17, 18వ డివిజన్ ల టీడీపీ అధ్యక్షులు రాయరంగమ్మ, వేముల దుర్గారావు, టీడీపీ నాయకులు మునిపోలిపల్లి, భద్ర, పల్లా సాగర్, అశోక్, మొకర ఆదిబాబు పగడాల వెంకటేశ్వరరెడ్డి, గార్లపాటి అశోక్, పగడాల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తా




### బీసీలు అన్ని రంగాల్లో ముందుండాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షులు బోను దుర్గా నరేష్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బీసీలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్ ఆకాంక్షించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలవుతున్న బీసీలలో ఎదుగుదల లేదని, బీసీలకు సముచిత న్యాయం జరగడం లేదని వాపోయారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు..ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా బోను దుర్గా నరేష్ ను రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జనవరి 6వ తేదీన నియమించడం జరిగింది. హైదరాబాదులో ఈ విషయాన్ని అధికారికంగా ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవాడ వెటర్నరీ కాలనీలోని దుర్గా నరేష్ నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు సముచిత న్యాయం జరగడంలేదని, ఏ పార్టీలోను బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో ముందుండాలని, బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని, బీసీ క్రిమిలేయర్ తొలగించాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఏ పార్టీకి కొమ్ము కాయకుండా పనిచేసేది జాతీయ బీసీ సంక్షేమ సంఘం అని తెలిపారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేది జాతీయ బీసీ సంక్షేమ సంఘం మాత్రమే అన్నారు. ఈ కార్యవర్గ సమావేశ ముఖ్య ఉద్దేశం 26 జిల్లాలకు అధ్యక్షులను, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లను, విద్యార్థి విభాగాన్ని, యూత్ విభాగాన్ని, మహిళా విభాగాన్ని, ఉద్యోగ విభాగాన్ని తదితర కమిటీలన్నింటిని ఏర్పాటు చేసుకుని జనవరి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28 నుండి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున తమ గళం అక్కడ వినిపిస్తామన్నారు.. ఎంతమందితో ఢిల్లీ వెళ్లాలనే దానిపై తగు సూచనలు నూతన కమిటీతో చర్చిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రంగు విక్రమ్, బీసీ సంఘం నాయకులు కిరణ్, చింత శ్రీనివాస్, మెండం జ్యోతి, వివిధ జిల్లాల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాభాగ్యం... మా భాగస్వామ్యం ఆనందదాయకం




### టీటీడీ నిత్యాన్నదానానికి కూరగాయలను అందజేసిన రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ వాసులు

**విజయవాడ మేజర్ న్యూస్ :** కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, కలియుగ వైకుంఠం ఏడుకొండలపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం లో పాలు పంచుకునే అవకాశం సామాన్యులకు కూడా కల్పించడం ఎంతో ముదావహమని బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణం అన్నారు. తాడేపల్లి లోని రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ వాసుల సహకారంతో 10 టన్నుల కూరగాయల వాహనానికి ఆదివారం ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ మహత్కార్యానికి నగరంలో ఆద్యుడైన దివంగత మండవ కుటుంబరావు ఆశయాలను కొనసాగించేందుకు ఎంతో మంది సాధారణ భక్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గత 18 సంవత్సరాలుగా నిరంతరాయంగా కూరగాయల పంపిణీ చేసే అవకాశం ధార్మికవేత్తలకు దక్కిన మహద్భాగ్యమన్నారు. సమాజంలో ఎంతోమంది తమ తమ ఆకాంక్షల మేరకు సమాజ సేవకు వారి పరిధి మేరకు అందిస్తున్న సేవల్లో అన్నదానానిదే అత్యున్నత స్థానమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావడం లభించే అవకాశం అందరికీ ఉండదన్నారు. మనం చేసే మంచి కర్మలే తిరిగి మనకు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. ఇటీవల తిరుపతి దుర్ఘటనలో మరణించిన స్వామివారి భక్తుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. కూరగాయలను విరాళంగా అందించిన దాత కంటే రామ మోహనరావు, రాధిక దంపతులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆలోచనల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా స్వామి వారికి సేవ చేసుకునే అదృష్టం మాకు కలిగిందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మరడ నాగేంద్ర మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని కీర్తిశేషులు మండవ కుటుంబరావు 2006లో అప్పటి టీటీడీ చైర్మన్ దివంగత కనుమూరి బాపిరాజుతో చర్చించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. గత 18 సంవత్సరాలుగా దేవదేవుడుని దర్శించుకునే ప్రతి భక్తునికి దాతలు వితరణ చేస్తున్న కూరగాయలతోనే నిర్వహిస్తోందన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. మనం చేసే ప్రతి సత్కార్యము మనం నమ్మిన దైవశక్తి పిలుపు మేరకే నిర్వహించగలుగుతున్నామన్నారు. తనకు ఉన్నదానిలో ఒకరికి ఇవ్వడం అనే సంతోషం మనలో ఒక గొప్ప చైతన్యాన్ని నింపుతుందన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ అద్వితీయ వితరణకు సహాయం అందించిన ప్రతి ఒక్కరూ అభినందనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో వి. కోటేశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు, ఏవీఆర్కే ప్రసాద్, జగదీష్, ఎన్. ఎస్. ఎన్. రావు, ఉపేంద్ర, పూర్ణచంద్రరావు, భవాని శంకర్, రామారావు తదితరులతో సహా పలువురు ధార్మిక, ఆధ్యాత్మికవాదులు పాల్గొన్నారు.

# హమ్మయ్య.. మొత్తానికి షెడ్డు తొలగించారు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా అధికారులను,నగరపాలక సంస్థ సిబ్బందిని, అభినందిస్తున్న గాంధీనగర్ ప్రజలు హమ్మయ్య..! మొత్తానికి ఆక్రమిత షెడ్డు తొలగించారని గాంధీనగర్ ప్రజలు ఊపిరి పీల్చుకుంటు న్నారు. గాంధీనగర్ ఏపీటీఎఫ్ ఆఫీస్ ఎదురుగా ఆక్రమించబడిన షెడ్డుని, నగర పాలక సంస్థ అధికారులు ఎట్టకేలకు తొలగించారు. ఇటీవల గాంధీనగర్ ఏపిటిఎఫ్ ఆఫీస్ ఎదురుగా వెహికల్ పార్కింగ్ షెడ్ అనధికారికంగా నిర్మించడం జరిగింది. సదరు విషయాన్ని **నేటి దినపత్రిక సూర్యలో** ఇటీవల ప్రచురించడం జరిగింది. ఎవరికి వారు వారి ఇంటి ముందు, ఇలా ఆక్రమించుకోవడం వల్ల గాంధీనగర్ వీధులు, మరింత ఇరుకుమయమై చిన్నబోతాయని, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడతాయని, **నేటి దినపత్రిక సూర్యలో,** తెలియజేయడం జరిగింది. దానికి స్పందనగా జిల్లా అధికారులు,నగరపాలక సంస్థ అధికారులు ఆక్రమించబడిన సదరు షెడ్డును యుద్ధప్రాతిపదికగా ఆదివారం ఉదయమే తొలగించడం జరిగింది. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి తక్షణం ఈ షెడ్డు తొలగించడానికి తీసుకున్న చర్యల పట్ల గాంధీనగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేస్తే కలెక్టరేట్ చుట్టూ పక్కల సుందరీకరణ చక్కగా ఉంటుందని, ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఏఎంసీ చైర్మన్ రేస్‌లో కారుపాటి మణికుమారి





## మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరుడుగా భర్త కారుపాటి డేవిడ్

**జగ్గయ్యపేట జనవరి 12 మేజర్ న్యూస్ :** నియోజక వర్గస్థాయిలో ఎమ్మెల్యే తర్వాత రెండవ పదవిగా భావించే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కోసం పలువురు నాయకులను ప్రసన్నం చేసే దిశగా పరుగులు తీస్తున్నారు జగ్గయ్యపేట నియోజకవర్గం ఏఎంసి చైర్మన్ పదవి ఎస్సీ మహిళా రిజర్వ్ అయినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రం లోను నియోజకవర్గంలోనూ టిడిపి పార్టీ అధికారంలో ఉండడంతో నియోజకవర్గంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం వర్గం మాజీ ఎమ్మెల్సీ తొండపు జనార్దన్ వర్గం ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వర్గం గా ఎవరికి వారు తమ అనుచరులను ఏఎంసి చైర్మన్ పదవి కట్టబెట్టేందుకు సన్నహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ అనుచరుడుగా మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచిగా అనేక సేవలు అందించిన మంచి గుర్తింపు తెచ్చుకున్న కారుపాటి మణికుమారి భర్త డేవిడ్( నాగేశ్వరరావు )పేరు దాదాపుగా ఖరారు అయినట్లుగా నియోజకవర్గంలో వినికిడి. అంతే గాక కారుపాటి డేవిడ్ (నాగేశ్వరరావు )మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, శ్రీరాం చినబాబుతో అనేక సత్ సంబంధాలు కలిగి ఉండడం, పార్టీకి నిబద్ధత కలిగిన వ్యక్తిగా సౌమ్యుడిగా వివాదరహితుడుగా విద్యావంతుడుగా మంచి పేరు తెచ్చుకున్నారు. చిల్లకల్లు మేజర్ గ్రామపంచాయతీలో అధికార వైఎస్ఆర్సిపి పార్టీకి ఎదురు నిలబడి తెలుగుదేశం పార్టీకి మెజారిటీ ఓట్లు రావడంలో తనదైన శైలిలో వ్యవహరించిన వ్యక్తులలో కారుపాటి డేవిడ్ (నాగేశ్వరరావు) కూడ ఒకరు అని చెప్పవచ్చు. వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిగా పనిచేస్తూ విద్యావంతుడు కావడంతో రాజకీయాల్లో అనేక ఒడుదుడుకులు ఎదుర్కొంటూ నియోజకవర్గంలో టిడిపి చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడంతో నియోజకవర్గంలో మంచి పట్టుఉన్న వ్యక్తిగా అగ్ర నాయకులకు నమ్మినబంటుగా కరోనా సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి గ్రామీణ ప్రాంతాలకు చెందిన నేతలకు ముందు అవకాశం కల్పించే విధంగా అధిష్టానం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ విధంగా చూసుకున్నట్లయితే చిల్లకల్లు మేజర్ గ్రామపంచాయతీ కావడం గ్రామీణ ప్రాంతం అవడంతో ఈ ప్రాంతానికి చెందిన వారికి అవకాశం కల్పిస్తే నిత్యం అందుబాటులో ఉండే అవకాశం కూడా ఉండటంతో దాదాపుగా కారుపాటి డేవిడ్ (నాగేశ్వరరావు )సతీమణి కారుపాటి మణికుమార్ కి ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నియోజకవర్గంలో ప్రచారం బాగా జరుగుతుంది. అలాగే నియోజకవర్గంలో చిల్లకల్లు గ్రామపంచాయతీ కేంద్ర బిందువుగా ఉండడంతో ఈ ప్రాంతం వారికి అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల వారికి ప్రాంతాల వారికి సమీకృత న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్లేషకులు భావన.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, నాటి సంస్కృతి ని నేటి తరానికి అందించేందుకు గ్రామీణ యువజన వికాస సమితి చేస్తున్న కృషి ప్రశంసనీయమని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గాంధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం బహుమతి ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కనపర్తి మాట్లాడుతూ తెలుగు ప్రజల అతి పెద్ద పండుగ సంక్రాంతి అని,గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలు, క్రీడలను ప్రోత్సహిస్తున్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అభినందనీయులు అన్నారు. యువతను జూదాల వైపు కాకుండా చక్కని కార్యక్రమాల వైపు ఆకర్షించటం మంచి పరిణామం అన్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంప్రదాయ నృత్యం, ప్రాచీన కళలు, క్రీడల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అభినందనీయులు అన్నారు. మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపే కార్యక్రమాలు, తెలుగు పండుగలు, సంస్కృతి గొప్పతనం చాటి చెప్పే కార్యక్రమాల నిర్వహణకు గాంధీ క్షేత్రం ప్రతినిత్యం వేదికగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ బాలుర విభాగం విన్నర్స్ మాజేరు జట్టు, రన్నర్ తలగడదీవి జట్టు, బాలికల విభాగం విన్నర్ తలగడదీవి, రన్నర్ అవనిగడ్డ జట్టు క్రీడాకారులు నిలిచారు. నృత్య పోటీల్లో లింగారెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్ బాలికలు, అవనిగడ్డ నారాయణ స్కూల్ బాలికలు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. విజేతలకు కనపర్తి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్ – సాయి సుప్రియ దంపతులు నగదు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. కూనపరెడ్డి చంద్రశేఖర్, పీడీ మారుతీ, యర్రంశెట్టి సుబ్బారావు, గుడిసేవ విష్ణు ప్రసాద్ పర్యవేక్షించారు.



## గోకులం షెడ్లను ప్రారంభించిన టీడీపీ నాయకులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు మండలం ఎస్ ఎన్ గొల్లపాలెం, గంటలమ్మపాలెంలో గోకులం షెడ్లను కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జులు కాగిత వెంకటేశ్వరావు, తలారి సోమశేఖర్, యం డి ఓ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 90% సబ్సిడీతో నిర్మిస్తున్న గోకులం షెడ్లను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అమ్మిరెడ్డి శివయ్య, చండిక పాండురంగరావు, రామదేని వేణు, కృష్ణా, సురేష్, నూకల పున్నారావు, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**పామర్రు జనవరి 12 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ సారధ్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పామర్రులోని బొమ్మరెడ్డి సీతారెడ్డి కళ్యాణమండపంలో ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ మండపం ప్రాంగణంలో గ్రామీణ సంస్కృతిని ప్రతిబింపిస్తూ ఏర్పాటు చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా–విశ్రమ దంపతులు పాల్గొని నిర్వాహకులను అభినందించడంతో పాటు విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరోజు ముందే సంక్రాంతి పండుగ వచ్చింది అన్న విధంగా ఉల్లాసవంతమైన వాతావరణంలో ఉత్సాహంగా ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో...
## ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు



**జగ్గయ్యపేట,జనవరి 12, మేజర్ న్యూస్ :** పట్టణంలో బస్టాండ్ ఎదురుగా మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణంలో ఉన్న స్వామి వివేకానంద 162వ జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ ఆయనే స్ఫూర్తి ప్రదాత, భరతమాత భాగ్యవిధాత అని అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను, హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు, తన బోధనలతో యువతలో చైతన్యాన్ని రేకెత్తించిన స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ఎస్ఐ చంటిబాబు కౌన్సిలింగ్



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం లోని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఎస్ఐ చంటిబా బు ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యక్ర మాలకు పాల్పడిన, సంఘ విద్రోహ శక్తులను రెచ్చగొట్టే చర్యలకు దిగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లంతా తమ ప్రవర్తనలు మార్చుకొని, సత్ప్రవర్తన తో మెలగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి వివేకానందుడు



## స్వామి వివేకానంద స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 12, మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని చేరుకునేందుకు శ్రమించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజనోత్సవం సందర్భంగా విజయవాడలోని రాఘవయ్య పార్కు వద్ద జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. అధికారులతో కలిసి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌశీల్యం, నిరంతర అధ్యయనంతో స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని యువత తమను తాము తీర్చిదిద్దుకుంటూ ముందడుగు వేయాలని సూచించారు. ఆయన సందేశం యువత విజయానికి సరైన మార్గనిర్దేశనమని పేర్కొన్నారు. ఏటా ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందాన్నిస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని.. రాష్ట్రం, దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## యువతే దేశానికీ ఆదర్శం : శాసనమండలి సభ్యులు పి. అశోక్ బాబు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎంతోమంది ప్రముఖులు భారతదేశంలో జన్మించారని అందులో స్వామి వివేకానంద ఒకరని శాసనమండలి సభ్యులు పి. అశోక్ బాబు తెలిపారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖా ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నేషనల్ యూత్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు అశోక్ బాబు, యువజన సర్వీసుల శాఖ కమిషనర్ శారదావి మాట్లాడారు. స్వామి వివేకానంద 162వ జయంతి కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. వి. డి. ఎస్. రామ కృష్ణ, కృష్ణా, ఎన్ టి ఆర్ జిల్లాల సిఈవో యు. శ్రీనివాస్, ఏలూరు సిఈవో ప్రభాకరరావు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



### అవనిగడ్డ గాంధీక్షేత్రంలో ..

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నేటి యువతకు స్ఫూర్తి అమితమైన జ్ఞాన సంపన్నుడైన వివేకానందుడు అని విద్యా వేత్త, ఎన్ఆర్ఐ ప్రొఫెసర్ మూల్పూరి వెంకట్రావ్ అన్నారు. స్థానిక గాంధీక్షేత్రం లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి ఎన్నారై వెంకట్రావు వివేకానంద విగ్రహానిక పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూల్పూరి వెంకట్రావ్, రచయిత వేమూరి రాజేష్ లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకే యుగంధర్, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు. గాంధీ క్షేత్రం ఈశ్వర్ అకాడమీ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రదర్శించిన కర్రసాము వీక్షకులను ఆకట్టుకుంది.

### డిగ్రీ కళాశాలలో..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఆదివారం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల ముఖద్వారం వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పోస్టుమాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రాఘవరావు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ టిఎంఎస్ రామదాసు న్యాయవాది తిమ్మన సుబ్బారావు పీఈటీలు కోసూరి పూర్ణచంద్రరావు విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు అడపాల మధు వాకర్ అసోసియేషన్ సభ్యులు కొండవీటి కిషోం పాల్గొన్నారు

### జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

**జగ్గయ్యపేట,జనవరి 12, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం వివేకానందుని జయంతి సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. వివేకానందుని చిత్రపటానికి నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రధాత, తన అపార మేధస్సుతో దేశ ఖ్యాతిని విశ్వావ్యాప్తం చేసిన మహున్నత వ్యక్తి, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని, దేశ ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని ఈరోజు అయిన జయంతి వేడుకలు యావత్తు దేశవ్యాప్తంగా కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, న్యాయవాది సత్య శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నె అప్పారావు, వైసీపీ మహిళా నాయకురాలు ఈశ్వరి, గోగుల వెంకయ్య, ఉపేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.





### సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

**గన్నవరం, జనవరి 12, మేజర్ న్యూస్:** గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గన్నవరం మండల కన్వీనర్ దాసరి శ్రీనివాసరావు, బి.నాగ ప్రసాద్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. అపార విశ్వాసం, అనంత శక్తి – ఇవే విజయసాధనకు మార్గాలు. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు నేటి యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సమసమాజ స్థాపనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు, మట్ట గిరి, చెక్క విష్ణు, గ్రామ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోలుకొండలో సందడి వాతావరణంలో జరిగిన సంక్రాంతి సంబరాలు





**నందివాడమేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలుకొండ గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సందడి వాతావరణంలో జరిగాయి. ఎమ్మెల్యే రాము పార్టీ నేతలతో కలిసి ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే రాము తిలకించారు. అనంతరం పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులను అందచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం మన సంక్రాంతి పండుగలని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసరావు, టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు, తమ్మారెడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ మనేపల్లి ఝాన్సీ కుమారి, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు కురమా శ్రీను, నీటి సంఘ అధ్యక్షులు బొమ్మన బోయిన ఏసుబాబు,లక్ష్మీ పురపు శ్రీనివాసరావు, మానేపల్లి అనిల్,బొర్రా శాంతి,యలమంచిలి సుష్మ, పెద్ద సంఖ్యలో మహిళలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెలియకున్నా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడండి



**గుడివాడ మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులు తమకు తెలియకున్నా వెంటనే ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడాలని వాహన చోదకులు, ప్రయాణికులను గుడివాడ రూరల్ ఎస్సై చంటిబాబు కోరారు. గోల్డెన్ అవర్లో ఆసుపత్రికి తరలిస్తే ఎన్నో ప్రాణాలను నిలబెట్టవచ్చని డ్రైవర్లు, ప్రయాణికులకు సూచించారు. ప్రమాదాలకు గురైన వారిని గోల్డ్ అవర్లో ఆసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను నిలబెట్టిన వారు అవుతారని తెలిపారు. ఇలాంటి వారికి గుడ్ సమార్టన్ కింద లక్ష వరకూ బహుమతిని ప్రభుత్వం ప్రకటించినట్లు ఎస్సై తెలిపారు. తమ కళ్ళముందే ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నా సంఘటనను చూసిన ప్రయాణికులు, వాహన చోదకులు తాము కేసులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఏవేవో అపోహలతో పట్టించుకోకుండా వెళ్లిపోతారన్నారు. ఇలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ఎలాంటి కేసులు ఎదుర్కోరని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా విదేశీ బంగారం పట్టివేత




**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారీ మొత్తంలో రూ.14.37 కోట్ల విలువైన విదేశీ-బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా విజయవాడ కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అందించిన వివరాల ప్రకారం.. విజయవాడలోని కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనరేట్ అధికారులు భారీ ఆపరేషన్‌లో స్మగ్లింగ్ బంగారాన్ని తీసుకెళ్తున్న 16 మందిని సోదా చేసి 14.37 కోట్ల విలువైన 17.90 కిలోల విదేశీ స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం పరచుకున్నారు. తాడిపత్రి రైల్వే స్టేషన్, నెల్లూరు రైల్వే స్టేషన్, బొల్లాపల్లి టోల్ ప్లాజా వంటి వివిధ ప్రదేశాలలో ఈ స్వాధీనం జరిగింది. నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు, విజయవాడలోని కస్టమ్స్ కమిషనరేట్ (ప్రివెంటివ్), సెంట్రల్ జిఎస్‌టి, తిరుపతి, సెంట్రల్ జిఎస్‌టి, గుంటూరు కమిషనరేట్ అధికారులతో కూడిన బృందాలు మూడు రోజుల పాటు సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రదేశాలలో స్మగ్లింగ్ ముఠాలను అరెస్టు చేశాయి. ఈ వ్యక్తులు కేరళ, తమిళనాడు నుండి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని తీసుకువెళుతున్నారు. కొన్ని సందర్భాల్లో, బంగారం అక్రమ రవాణా స్వభావాన్ని మరుగుపరచడానికి వారు ఉద్దేశపూర్వకంగా విదేశీ గుర్తులను తొలగించారని గమనించబడింది. ఈ మొత్తం ఆపరేషన్‌లో, మహిళా క్యారియర్‌తో సహా 16 మందిని కస్టమ్స్ చట్టం 1962 నిబంధనల కింద అరెస్టు చేశారు. విశాఖపట్నంలోని గౌరవనీయమైన ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు నిందితులను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. కస్టమ్స్ శాఖ అప్రమత్తంగా ఉంది, అక్రమ రవాణాను అరికట్టడానికి, దేశ ఆర్థిక, జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి కట్టుబడి ఉంది. అక్రమ రవాణా లేదా కస్టమ్స్ సుంకం ఎగవేతకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించమని పౌరులను ప్రోత్సహిస్తుంది. అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి, ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి కస్టమ్స్ విజయవాడ బృందం చేసిన అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ ఆపరేషన్ నిదర్శనం. 2023-24 సంవత్సరంలో, విజయవాడ కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ రూ.19 కోట్లకు పైగా విలువైన 32 కిలోలకు పైగా అక్రమ రవాణా చేసిన బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో కస్టమ్స్ విజయవాడ బృందం ఇప్పటివరకు 16.15 కోట్ల విలువైన 20.41 కిలోగ్రాముల నిషిద్ధ బంగారాన్ని స్వాధీనం చేసుకుంది, రూ.6.5 కోట్ల విలువైన 65 లక్షల అక్రమంగా రవాణా చేయబడిన సిగరెట్ స్టిక్ లను స్వాధీనం చేసుకుంది.

# కోడి పందేల బరులపై పోలీసులు దాడి





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని కోడిపందాల బరుల పై డిఎస్పి మురళీధర్ ఆదేశాలతో పోలీసులు దాడులు నిర్వహించి బరులను ధ్వంసం చేశారు. ఆదివారం లంక గ్రామాలతో పాటు అవనిగడ్డ, పులిగడ్డ, ఎడ్లంక గ్రామాలతో పాటు పలు ప్రాంతాలలో కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను అవనిగడ్డ పోలీసులు ధ్వంసం చేసి హెచ్చరికలు జారీ చేశారు. అవనిగడ్డ సి ఐ యువ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక జూద కార్యక్రమాలపై జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఉక్కు పాదం మోపారన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు సాంప్రదాయ క్రీడలు మినహా జూద కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండగ అంటే సాంప్రదాయ క్రీడలకు నేల వెంపుతో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనంద ఉత్సాహాల నడుమ జరిగేదని, అలా జరగాల్సిన పర్వదినాన్ని సాంప్రదాయ క్రీడల పేరుతో చట్ట వ్యతిరేక జూద కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఎన్నో కుటుంబాలను చిదిమేస్తున్న పందెపు రాయుళ్లపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సాంప్రదాయ క్రీడల పేరుతో జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఎక్కడైనా జూద క్రీడలు నిర్వహిస్తే 112 కి గాని, హెల్ప్ లైన్ నెంబర్ 9 4 9 1 0 6 8 9 06 కి సమాచారం అందిస్తే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో అద్భుత ప్రారంభాలకు నాంది పలికి ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కష్టాలను దహించే భోగి మంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లులు, చిన్నారుల చిరునవ్వులు, పిండి వంటల ఘుమ ఘుమలు, బంధుమిత్రుల సందళ్లు, బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. మకర సంక్రాంతి ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతీ ఇంటిని ఆనందంతో నింపాలని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ ఆకాంక్షించారు.

# పశుసంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు



**ఇబ్రహీంపట్నంలో 27 గోకులాలకు రూ.57.50 లక్షలు మంజూరు.**

**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడి**

**కేతనకొండలో గ్రామంలో గోకుల షెడ్లు ప్రారంభం**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పశు సంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పశువులు కలిగిన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలో 27 గోకులాల షెడ్స్ నిర్మాణానికి కాను రూ.57.50 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పశుసంపదను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోకులం షెడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధులతో ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. 6 పశువులు కలిగిన లబ్ధిదారునికి మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి రూ.2.3 లక్షలు, 4 పశువుల షెడ్డు నిర్మాణానికి రూ.1.85 లక్షలు, 2 పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 1.15 లక్షలు, అదేవిధంగా 50 గొర్రెలు కలిగిన లబ్ధిదారులకు రూ. 2.30 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మినీ గోకులం నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే ఉందని, ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలందరూ సంతోషంగా పండగ చేసుకోవడానికి సిద్ధమవుతున్నారనడానికి ఇదే నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం మిని గోకులం షెడ్లను మంజూరు చేస్తోందన్నారు. మినీ గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్జాని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సీనియర్ కాంగ్రెస్ వాది అర్జా అర్జున రావు కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. ఇటీవల అర్జున్ రావు సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం సింహాద్రి అర్జున్ రావు నివాసానికి వెళ్లి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా అర్జున్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు సంక్రాంతి



**గుడివాడ, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు నెలవు అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి అధ్యక్షతన టీడ్కో కాలనీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం పాల్గొన్నారు. ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే రాము పరిశీలించి, అనంతరం గొబ్బెమ్మల నృత్యాలు, కోలాట ప్రదర్శనలు, గంగిరెద్దుల విన్యాసాలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు, హరిదాసు కీర్తనలను కూటమి నాయకులతో కలిసి తిలకించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ మండలం టిడిపి యూత్ అధ్యక్షుడు కర్రే వెంకటగిరి, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, మండల టిడిపి నాయకులు జోజి బాబు, అశోక్, చిన్ని, వెంకీ, చిన్న నైనాల, జనసేన నాయకులు పెద్ది కిషోర్ సంక్రాంతి సంబరాల కమిటీ సభ్యులు కర్రే సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మయ్య జుజ్జూరు రోడ్డు వేస్తున్నారు



**కంచికచర్ల జనవరి 12 మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి గుంటల మయంగా ఉండి,దుమ్ము,ధూళి తో నరకం అనుభవించిన ప్రజలకు నేటికి మోక్షం కలిగింది. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అధోగతి పాలైన జుజ్జూరు రోడ్డు ఎట్టకేలకు సంక్రాంతికి మోక్షమార్గాన్ని సంతరించుకుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలలు కూడా ఈ రోడ్ లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డిసెంబర్ 2న శంకుస్థాపన జరిగిన ఈ రోడ్డు పూర్తి కాదేమో అని ప్రజలు ఆందోళన చెందారు. 40 రోజులకు గాను ఆదివారం తెల్లవారుజాము నుండి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఈ రహదారిలోని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# సంక్రాంతి సంబరాల్లో ఎంపీ బాలశౌరి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ముప్పారాజా ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ రైతు సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పాడిపంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంక్రాంతి జరుపుకోవాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే భారతీయ సంస్కృతి జీవన విధానం తెలియజేసే అతిపెద్ద పండుగని పెనమలూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముప్పా రాజా




ఏర్పాటు చేసిన ఎడ్లబల ప్రదర్శనను తిలకించి ముగ్గుల పోటీలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి సంక్రాంతి జరుపుకోవాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు.




















18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999